epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా

Voice Of Democracy

సంపుటి: 01 సంచిక:178

24 క్యారెట్లు 155,457.00 | కిలో వెండి 2,20,547.00 | tcnewsdaily | 25.01.2026 ఆదివారం, హైదరాబాద్


సమస్య ఎదురైనప్పుడు
మౌనం కంటే మాటలే
ఎక్కువగా పనిచేస్తాయి
అనుకున్నప్పుడు మాత్రమే
మనం మాట్లాడాలి
కన్ఫ్యూషియస్



# భారీ అగ్ని ప్రమాదం

## నాంపల్లిలో ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు

- మంటల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు
- రోబో సాయంతో అగ్నిమాపక సహాయక చర్యలు
- పరిసర భవనాల్లో ఉన్న వారిని ఖాళీ చేయించిన పోలీసులు
- రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్, బాహుబలి క్రెయిన్, రోబో
- సహాయక చర్యల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, మెడికల్, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది
- 16 ఫైరింజన్లు, 20 ట్యాంకర్ల వినియోగం
- భారీ పోలీస్ బందోబస్తు..
- రాత్రి వరకూ అదుపులోకి వచ్చిన మంటలు
- బాధ్యులపై చట్టప్రకారం చర్యలు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన సజ్జనార్



హైదరాబాద్ నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. లోపల ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు చిక్కుకున్నారు. మంటలు వ్యాపించడం.. పొగ కమ్ముకోవడం రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకంగా మారింది. లోపల ఉన్న వారి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెస్క్యూ టీం శనివారం రాత్రి కూడా సహాయక చర్యలు కొనసాగించింది.

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
రాత్రి 10 గంటల వరకు మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ కమ్ముకోవడంతో సిబ్బందికి లోపలికి వెళ్లడం ఇబ్బందిగా మారింది. అబిడ్స్ జీపీఓ నుంచి నాంపల్లి వెళ్లే దారిలో నాలుగు అంతస్తుల్లో సాయి విశ్వాస్ చాంబర్స్, ఫర్నీచర్ క్రిస్టల్, ఫర్నీచర్ క్యసిల్, శుభ్ ఫర్నీచర్స్ పేర్లతో దుకాణాలున్నాయి. సెల్లార్‌ను గోదాంగా ఉపయోగిస్తున్నారు. గోదాంలో అట్టలు, చెక్కలతో చేసిన ఫర్నీచర్, ఫోమ్, థర్మకోల్, ప్లాస్టిక్‌తోపాటు ఇతర సామగ్రిని నిల్వ చేశారు. అయితే శనివారం మధ్యాహ్నం 12:30గంటల సమయంలో సెల్లార్ నుంచి పొగలు వచ్చాయి. అది ఎవరూ గుర్తించకపోవడంతోపాటు క్షణాల వ్యవధిలో భారీగా మంటలు వ్యాపించాయి.దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆందోళనకు గురైన స్థానికులు, సమీప దుకాణాదారులు వెంటనే అబిడ్స్ పోలీసులతోపాటు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతం అంతా


।మిగతా 2 లో।




## పురపాలక ఎన్నికల్లో 'తెలంగాణ జాగృతి' పోటీ

- సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి
- ఆ మేరకు ఏఐఎఫ్‌బీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు
- జాగృతి పార్టీ రిజిస్ట్రేషన్ ఇంకా మూడు నెలల సమయం
- ఊపందుకున్న మున్సిపల్ పోరు
- గెలుపు గుర్రాల వేటలో అన్ని రాజకీయ పార్టీలు
- ఈ నెల 27న షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు పూర్తి కావాలని నిర్ణయం

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో త్వరలో జరగబోయే పురపాలక సంఘ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. మరోవైపు ఆ పార్టీ ముఖ్య నేతలు రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచారు. పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి మూడు నెలల సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. దీంతో మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన సింహం గుర్తుతో పోటీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ఏఐఎఫ్‌బీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి గుర్తు కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బీఫారంతో పోటీ చేయనున్నట్లుగా సమాచారం. పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ 27న ప్రకటన ఇచ్చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఈ తరుణంలో మున్సిపాలిటీల్లో విజయం


।మిగతా 2 లో।


# సింగరేణి ప్రజల ఆస్తి

## వ్యక్తిగత,రాజకీయ ప్రయోజనాల కోసం బురద జల్లితే రాష్ట్రానికి నష్టం

- సింగరేణి విచ్ఛిన్నానికి బీఆర్ఎస్ కుట్రలు
- ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు పన్నాగం
- టెండర్ల వివాదంలో సీఎం బామ్మర్ది పేరిట తప్పుడు ప్రచారం
- ఆ పార్టీ కోరితే 2014 నుంచి నేటి వరకు విచారణ
- 40 ఏండ్లుగా రాజకీయాల్లో విలువలతో ఉన్నా
- నా వ్యక్తిత్వంపై దాడి చేయడం బాధించింది
- వెంటనే ఆ పత్రిక బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
సింగరేణి విచ్ఛిన్నానికి బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. శనివారం హైదరాబాద్ లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వస్తున్న కథనాలను కొట్టిపారేశారు. బీఆర్ఎస్‌తో పాటు ఓ పత్రికాధిపతి అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎవరి కండ్లల్లో ఆనందం చూడాలని రాస్తున్నారో చెప్పాలని


।మిగతా 2 లో।


## సింగరేణి దోపిడీపై విచారణ జరపాలి

- బీఆర్ఎస్ , కాంగ్రెస్ ఒకర్ని మించి ఒకరు దోచుకున్నారు
- ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఇప్పడే ఎక్కువ గనుల దోపిడీ
- 2014 నుంచి ఇప్పటివరకు గనుల కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయండి
- కేటీఆర్, హరీశ్‌రావు సాక్షులుగా పిలిస్తే,
- అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు..?
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్




> సింగరేణిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, అనంతరం జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే, గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే, ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనన్నారు. ఆ సంస్థలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీ నడిపించారని ఆరోపించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే దోచుకుంటే, కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని విమర్శించారు.అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే, బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని గుర్తు చేశారు. రూ.42వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుని సింగరేణిని


।మిగతా 2 లో।


## గవర్నర్ పదవిని ఆర్ఎన్ రవి అవమానిస్తున్నారు

- గతంలో ఆయనలా ఎవరూ లేరు
- అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ప్రసంగం చదవకుండా వెళ్ళారు
- ఇలా ఆయన వెళ్లడం ఇది నాలుగోసారి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రసంగాన్నే గవర్నర్ చదవాలి
- అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదు
- దేశభక్తి గురించి తమకు పాఠాలు నేర్పించాల్సి అవసరం లేదు
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**
అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా గవర్నర్ ఆర్ఎన్ రవి తన పదవిని అవమానించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఆయన చర్యలను విమర్శించక తప్పడం లేదని, గతంలో తమిళనాడుకు వచ్చిన గవర్నర్లు ఎవరూ రవిలా లేరని అన్నారు. దేశభక్తి తమకు గౌరవం ఉందని, ఎవరూ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీ


।మిగతా 2 లో।


## ట్యాపింగ్ చేయకుంటే భయమెందుకు?

- గతంలో ఏ విచారణకైనా సిద్ధం అని మళ్ళీ డ్రామాలు ఎందుకు
- చట్టప్రకారమే కేటీఆర్, హరీష్ రావుల విచారణ
- ఫోన్ ట్యాపింగ్ అప్రజాస్వామికం
- నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ప్రభుత్వాలను చూసా
- కేసీఆర్ లాంటి నీచ రాజకీయాలు ఎక్కడ చూడలే
- మేం రాజకీయ కక్ష్యలకు పాల్పడితే మీరు ఎప్పుడో జైల్లో ఉండేవాళ్ళు
- అన్ని పార్టీల నేతలను చట్టబద్ధంగా విచారణకు పిలుస్తున్నారు
- బీఆర్ఎస్ నేతలకు టార్గెట్ చేశామనడం అవాస్తవం
- మంత్రి జూపల్లి కృష్ణారావు




**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
ప్రజల గోప్యతను తుంగలో తొక్కిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, తప్పు చేయకపోతే విచారణ అంటే ఎందుకు భయం? అని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. చట్ట ప్రకారం హరీష్ రావు, కేటీఆర్‌లకు నోటీసులు ఇచ్చి ఈ కేసులో సాక్షులుగా విచారణకు పిలిచారని, సాక్షులుగా పిలిస్తే వారు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు అనుసరించిందంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి జూపల్లి కృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడారు.జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ప్రభుత్వాలను


।మిగతా 2 లో।


## ఈసీ ఓటు 'చోరీ'లో పార్ట్నర్

- ఎస్ఐఆర్ అంటే ఓట్ల ఏరివేతే
- బీజేపీ ఓడిపోయే చోట ఓటర్లు మాయం
- ఒకే వ్యక్తి పేరుతో వేల అభ్యంతరాలు
- లక్షల ఫామ్-7 దరఖాస్తులతో రిగ్గింగ్ ప్లాన్
- ఇది కేవలం ఓట్ల తొలగింపు మాత్రమే కాదు
- రాజ్యాంగ హక్కులను హరించడం.
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం

# భారీ అగ్ని ప్రమాదం

**తరువాయి భాగం**



దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సెల్లార్ అంతా ఫర్నీచర్ ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు కష్టంగా మారింది. దాంతో బాహుబలి క్రెయిన్, జేసీబీతో ఫర్నీచర్ తొలగించారు. పై అంతస్తు వరకు బాహుబలి క్రెయిన్ సహాయంతో సుత్తెలతో అద్దాలను పగలగొట్టారు. ఇరుకైన గల్లీలో పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపిచడంతో ఎన్‌డీఆర్ఎఫ్, సివిల్, ర్యాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దించారు. సెల్లార్‌లో ఓ పక్క నీరు చేరడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చిన్న బోట్ ద్వారా లోనికి వెళ్లాల్సి వచ్చింది. రోబోను సైతం లోనికి పంపించి కెమెరాల సహాయంతో సెల్లార్‌లోని పరిస్థితిని అంచనా వేసేందుకు అధికారులు ప్రయత్నించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు 16 ఫైరింజన్లు ఉపయోగించారు. దాదాపు ఐదు వరకు అంబులెన్స్‌లు, వాటర్‌బోర్డు నుంచి 20 నీళ్ల ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు.

దుకాణం యజమాని సంతోష్ కొన్నేండ్లుగా ఫర్నీచర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అందులో వాచ్‌మెన్‌గా మాల్‌కు చెందిన యాదయ్య, లక్ష్మి దంతులుంటున్నారు. వారికి అఖిల్ (7), ప్రణిత(11) సంతానం. అంతా కలిసి సెల్లార్‌లోనే నివాసముంటున్నారు. పిల్లలు స్థానిక స్కూల్‌లో చదువుతున్నారు. నాంపల్లి సుభాన్‌పూర్‌కు చెందిన మాహ్మద్ హుస్సేన్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. శాస్త్రీపురానికి చెందిన సయ్యద్ ఆబీద్ కూడా శుభ్ ఫర్నీచర్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే ఉదయమే యాదయ్య, లక్ష్మి దంపతులు పిల్లలను సెల్లార్‌లో ఆడుకోవాలని చెప్పి బయటకు వెళ్లారు.

మధ్యాహ్నం సెల్లార్ నుంచి దట్టమైన పొగ వస్తుండటాన్ని గమనించిన సయ్యద్ ఆబీద్, మహ్మద్ హుస్సేన్, మేనేజర్ ఇంతియాజ్ పిల్లలను రక్షించేందుకు లోపలికి వెళ్లారు. అప్పటికే మంటలు, పొగ కమ్ముకోవడంతో వారు కూడా అందులో చిక్కుపోయారు. వారితో పాటు స్వీపర్‌గా పని చేస్తున్న 60 ఏండ్ల వృద్ధురాలు సైతం సెల్లార్‌లో ఉండిపోయినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. బాహుబలి క్రెయిన్, జేసీబీల సహాయంతో భవనంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది. గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో లోపల ఉన్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

**పరిశీలించిన హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్**

ప్రమాద సమయంలో నాలుగు అంతస్తుల భవనంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నట్టు అనుమానిస్తున్నామని హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్ తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో కలిసి ప్రమాద తీవ్రతను పరిశీలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో అందులో ఉన్న వారు బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ విచారిస్తామని తెలిపారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనాలను దారి మళ్లించామన్నారు. మంటలను అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని ఫైర్ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో స్టాక్‌ను నిల్వ చేశారన్నారు. లోపలికి వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ ఉండటం వల్ల సెల్లార్‌లోకి వెళ్లలేకపోతున్నామన్నారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు మరో రెండు గంటలు పట్టొచ్చని చెప్పారు. ఇప్పటికే సెల్లార్‌లోని ఫర్నీచర్ మొత్తాన్ని రెస్క్యూ టీమ్ ధ్వంసం చేసిందన్నారు. సంఘటన స్థలంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనా, జాయింట్ సీపీ దేవీస్ జోయేల్, డీసీపీ, హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ ఏంహెచ్‌వో డాక్టర్ పద్మజాతోపాటు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య, విద్యుత్‌శాఖ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# సింగరేణి దోపిడీపై విచారణ జరపాలి

**తరువాయి భాగం**

అప్పుల పాల్జేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మంతా దారి మళ్లించడం పరిపాటైందని తెలిపారు. సింగరేణి విషయంలో రెండు పార్టీల తీరును చూసి ప్రజలు, కార్మికులు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. తమ భాగోతం బయటపెడితే, మీ భాగోతం తాము బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

కేటీఆర్, హరీశ్‌రావు తో సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే, అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న విశ్వసనీయత దెబ్బతింటుందని తెలిపారు. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ తన సవాల్‌కు సిద్ధమా? అని ప్రశ్నించారు. మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? అన్నారు. ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? అని నిలదీశారు

# ట్యాపింగ్ చేయకుంటే భయమెందుకు?

**తరువాయి భాగం**

చూశాను. కానీ ఫోన్ ట్యాపింగ్ వంటి నీచమైన రాజకీయాలు కేవలం కేసీఆర్ హయాంలోనే చూశాం. 2021 నుండి తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు వెల్లువెత్తాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ఈటల రాజేందర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వంటి వారిపై నిఘా పెట్టారని వారు గతంలోనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. పోలీసులు, ఇంటెలిజెన్స్ వంటి వ్యవస్థలను సొంత పార్టీ బీఆర్ఎస్ నేతలను, ప్రతిపక్ష పార్టీ నేతలను, వ్యాపారవేత్తలను బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి, ప్రొఫెసర్ కోదండరాం వంటి వారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మీ రాజకీయ విలువలు ఏమయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కక్ష సాధింపులకు దిగలేదు. ఒకవేళ అదే మా ఉద్దేశమైతే మిమ్మల్ని ఎప్పుడో జైలుకు పంపేవాళ్లం. కానీ మేం చట్టాన్ని గౌరవిస్తున్నాం. కేవలం సాక్షిగా సమాచారం అడిగేందుకు సీఆర్పీసీ 160 నోటీసు ఇస్తేనే ఇంతలా భయపడిపోవాలా?' అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు.సాక్షిగా సిట్ విచారణకు పిలిస్తే, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు అంతలా ఆందోళన చెందుతున్నారని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గతంలో ఏ విచారణకైనా సిద్ధం అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో సంబంధం లేకపోతే, నిర్దోషులైతే భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అత్యంత దుర్మార్గం. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లో తొంగిచూడటం ఏ సంస్కృతిని సూచిస్తుందో బీఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో సిట్ దర్యాప్తులో తేలాల్సి ఉందని, నిజాలు బయటకు రావడం ఖాయమని చెప్పారు. రాజకీయ నాయకులు చట్టానికి అతీతులు కాదని, తప్పు చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా శిక్ష అనుభవించాల్సిందేనని జూపల్లి కృష్ణారావు అన్నారు.ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారిని కూడా సాక్షులుగా సిట్ అధికారులు పిలుస్తున్నారని, కేవలం బీఆర్ఎస్ నేతలనే టార్గెట్ చేశారని అనడం సరికాదన్నారు. చట్టబద్ధ సంస్థలపై బురద జల్లే ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు చేసిన వారు ఏ పార్టీ వారైనా శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. తెలంగాణ మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అవినీతి, కేసీఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసిన బీఆర్ఎస్ నేతలను ప్రజలు ఎప్పుడో విస్మరించారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్, హరీష్ రావు తమపై పడ్డ బట్ట కాల్చి ఇతరుల మీద వేసే పనులు మానుకోవాలని, చట్టప్రకారం విచారణకు హాజరై అధికారుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని హితవు పలికారు.

# అశ్వారావుపేటలో మున్సిపల్ టికెట్ల సెగ

- జిలుగు రవికే 19వ వార్డు టికెట్ ఇవ్వాలి
- జూపల్లి రమేష్ ఇంటిని ముట్టడించిన స్తానిక ప్రజలు
- జిలుగు రవి కష్టనష్టాల్లో తోడు ఉన్నాడు
- ఎన్నికల్లో పుట్టే పుట్టగొడుగు నాయకులు వద్దు
- మా ఓటు.. మా రవికే అంటూ ప్లకార్డులతో ఆందోళన



**అశ్వారావుపేట తెలంగాణ చౌరస్తా:**

రాజకీయాలంటే కేవలం టికెట్లు పంచుకోవడం, గెలిచిన తర్వాత కనుమరుగవ్వడం కాదు.. అది ప్రజాసేవ అని 19వ వార్డు ప్రజలు నిరూపిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల బేరసారాలు నడుస్తున్నాయన్న వార్తల నేపథ్యంలో, 19వ వార్డులో రాజకీయ సెగ పుట్టింది. తమ కష్టాల్లో తోడుండే జిలుగు రవికే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ని వాసాన్ని వందలాది మంది ప్రజలు ముట్టడించారు. గత రెండు దశాబ్దాలుగా పార్టీ జెండా మోస్తూ, అధికారం ఉన్నా లేకపోయినా వార్డు ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తి జిలుగు రవి. ఆయన కేవలం నాయకుడు మాత్రమే కాదు, వార్డులోని ప్రతి గడపకూ ఒక "ఇంటి మనిషి". డ్రైనేజీ సమస్యల నుండి అత్యవసర వైద్య సాయం వరకు ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి కూడా ఫోన్ ఎత్తే వ్యక్తి తమకు కావాలని ప్రజలు నినదించారు. ఎన్నికలు రాగానే కొత్త సూట్లు వేసుకుని వచ్చే పుట్టగొడుగు నాయకులు మాకు వద్దు. మా మురికివాడల్లోకి వచ్చి మా బాధలు చూసింది కేవలం రవి మాత్రమే. ఇప్పుడు ఆయనకు కాదని, ధనబలం ఉన్నవారికో లేదా ప్యారాచూట్ నాయకులకో టికెట్ ఇస్తే ఊరుకునే ప్రసక్తే లేదు" అని ధర్నాలో పాల్గొన్న వార్డు మహిళలు నిప్పులు చెరిగారు.

సాధారణంగా నాయకులు పిలిస్తే ప్రజలు వస్తారు. కానీ ఇక్కడ సీన్ రివర్స్ అయింది. జిలుగు రవికి అన్యాయం జరుగుతుందన్న చిన్న వార్తతో, ఎవరూ పిలవకుండానే స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చారు ప్రజలు. "మా ఓటు.. మా రవికే" అంటూ ప్లకార్డులతో జూపల్లి రమేష్ నివాసం వద్ద భీష్మించుక కూర్చున్నారు. ఈ ఆందోళనపై స్పందించిన జూపల్లి రమేష్, ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకున్నానని, పార్టీ అధిష్టానంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అయితే, ప్రజలు మాత్రం గట్టిగా సమాధానం చెప్పారు "మాటలు వద్దు.. రవి చేతిలో పార్టీ బి ఫామ్ పెట్టే వరకు మేము కదిలేది లేదు. జిలుగు రవిని కాదని వేరే ఎవరిని అభ్యర్థిగా పెట్టినా, 19వ వార్డులో కాంగ్రెస్ ఓటమికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# పురపాలక ఎన్నికల్లో 'తెలంగాణ జాగృతి' పోటీ

**తరువాయి భాగం**

సాధించాలని పలు పార్టీలు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో పలు పురపాలికల పరిధిలో రాజకీయ సమీకరణలు జోరందుకున్నాయి. ఛైర్మన్ పీఠమే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేగంగా పావులు కదుపుతున్నాయి.

పురపాలక ఎన్నికలకు ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. తుది ఓటరు జాబితాలు, వార్డుల వారీగా రిజర్వేషన్లు ప్రకటించడంతో పలుచోట్ల ఎన్నికల హడావిడి మొదలైంది. త్వరలోనే షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలు పలు వ్యూహాలు రచిస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఎలాగైనా గెలుపించుకోవాలని ప్రణాళికలు వేసుకుంటున్నాయి. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన విధంగానే పురపాలక పోరులో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. ఆ దిశగా తమ పార్టీ శ్రేణులను కదం తొక్కిస్తోంది.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ఆశావహులతో పలు ప్రధాన రాజకీయ పార్టీలు సంప్రదింపులు చేస్తున్నాయి. ప్రధానంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ ఆధారంగా పలుచోట్ల ఆశావహుల జాబితాతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా సమాచారం. గెలుపు గుర్రాల వేటలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. తాజాగా పురవార్డుల రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆశావహులు అప్పటి వరకు వేసుకున్న వ్యూహాలను మార్చి, విజయం సాధించడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వారు గెలవగలిగే, సమీప వార్డులపై దృష్టి సారిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు అధికంగా ఉండటంతో వారి భార్యలను పోటీలో దించేందుకు మంతనాలు, సన్నాహాలు చేస్తున్నట్లుగా సమాచారం. వార్డుల్లో విజయం సాధించేందుకు స్థానిక కుల పెద్దలు, క్రియాశీల వ్యక్తులతో చర్చిస్తూ అభిప్రాయాల సమీకరణ జరుగుతోంది.

**ఈ నెల 27న షెడ్యూల్ విడుదల**

రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఎస్ఈసీ రంగం సిద్ధం చేస్తోంది. ఈ నెల 27 తేదీన సాయంత్రం షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఆ రోజున ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశాన్ని నిర్వహిస్తారు. ఎన్నికల తుది ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన అనంతరం పురపాలక ఎన్నికల షెడ్యూలును విడుదల చేసే అవకాశం ఉంది. ఫిబ్రవరి 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఈసీకి సూచించిన విషయం తెలిసిందే. షెడ్యూల్ మేరకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన 15 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత రెండు రోజులకు రిజల్ట్స్ వెల్లడించనున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లాల వారీగా కలెక్టర్లతో దూరదృశ్య సమావేశం (వీడియో కాన్ఫరెన్స్) నిర్వహిస్తున్న ఎన్నికల సంఘం, చివరగా శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశమై ఏర్పాట్లకు సంబంధించి దిశానిర్దేశం చేసింది. శనివారం సాధారణ ఎన్నికల అబ్జర్వర్స్, సాయంత్రం ఎన్నికల వ్యయ పరిశీలకులతో ఎస్ఈసీ సమావేశం కానుంది

# సింగరేణి ప్రజల ఆస్తి

**తరువాయి భాగం**

డిమాండ్ చేశారు. ఆ పత్రిక రాసిన కథనాన్ని రక్తి కట్టిస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయడం, ఆ వెంటనే విచారణకు ఆదేశించడాన్ని తాను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఆ పార్టీ కోరితే 2014 నుంచి నేటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కేటాయింపులపై విచారణకు ఆదేశించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. సింగరేణి టెండర్లు, వాటికి సంబంధించిన ఫైళ్లు తన వద్దకు గానీ, రాష్ట్ర ప్రభుత్వం వద్దకు గాని రావని భట్టి స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలందించేందుకు సంస్థకు చెందిన బోర్డు స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థ విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారనీ, రాజకీయ జోక్యానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. నైని కోల్ బ్లాక్ టెండర్లలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బామ్మర్ది సుజన్‌రెడ్డికి చెందిన శోధా కన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్‌కు సంబంధం ఉందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను ఆయన ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదనీ, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలుల్లోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధానంలో వచ్చిన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ విధానంలో ఈ పద్ధతే అమల్లో ఉందని భట్టి తెలిపారు.

**సైట్ విజిట్ నిబంధన మేం పెట్టింది కాదు**

కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు సైట్ విజిట్ అనేది మేం పెట్టిన కొత్త నిబంధన కాదన్నారు. 2018, 2021, 2023లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్ (సీఎంపీడీఐఎల్ ) రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్‌లోనే ఉందని స్పష్టం చేశారు. అలాగే ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్‌లోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏండ్లుగా అమల్లో ఉందని గుర్తు చేశారు. సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపర్చారన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇదే విధానాన్ని దేశవ్యాప్తంగా అనేక సంస్థలు అమలు చేస్తున్నాయని వివరించారు.

**వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

తనపై చేసిన ఆరోపణలు చేసిన పత్రిక వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని భట్టి డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆ రాతలు వ్యక్తిత్వ హననం జరిగినవిగా భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది శాశ్వత ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. 40 ఏండ్లుగా రాజకీయాల్లో విలువలు కలిగి ఉన్న నా వ్యక్తిత్వంపై దాడి చేయడం బాధించిందని పేర్కొన్నారు. తప్పుడు రాతలతో సంస్థలోని కార్మికులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. "సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది" అని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని వారి చెమటని స్వయంగా చూశాననీ, గద్దలను, రాబందులను, పెద్దలను వాలనివ్వనని భట్టి అన్నారు. సంస్థను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# లోపభూయిష్టంగా సర్ ప్రక్రియ

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ (92 ఏండ్లు) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరికొద్ది నెలల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో సర్ ప్రక్రియను అత్యంత వేగంగా, హడావుడిగా, అనవసర తొందరపాటుతో నిర్వహిస్తున్నారన్నారు. దీని వల్ల ప్రజాస్వామ్య భాగస్వామ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. బోస్టన్ నుంచి ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఓటర్ల జాబితా సవరణ అనేది చాలా పారదర్శకంగా, తగినంత సమయం కేటాయించి చేయాల్సిన ప్రక్రియ. కానీ పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం సర్ ప్రక్రియ జరుగుతున్న తీరు చూస్తుంటే, అది చాలా లోపభూయిష్టంగా కనిపిస్తోంది. ఓటర్లు తమ అర్హతలను నిరూపించుకోవడానికి అవసరమైన పత్రాలను సమర్పించేందుకు తగినంత సమయాన్ని ఎన్నికల అధికారులు ఇవ్వడం లేదు. ఇది ఓటర్లకు అన్యాయం చేయడమే అవుతుంది. అంతేకాదు ఇది భారత ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే అవకాశం ఉంది." అని అమర్త్యసేన్ వివరించారు.సర్ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారుల తీరును అమర్త్యసేన్ ఎండగట్టారు. "కొన్ని సార్లు ఎన్నికల సంఘం అధికారులకే తగినంత సమయం లేనట్టు అనిపిస్తోంది" అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత అనుభవాన్ని పంచుకున్నారు. "నా సొంత నియోజకవర్గం శాంతినికేతన్. అక్కడ నా వ్యక్తిగత వివరాలు అన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు నా అర్హతలపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. నా పుట్టిన తేదీ నాటికి మా దివంగత అమ్మగారి వయస్సు ఎంత అని అడిగారు. వాస్తవానికి మా అమ్మ కూడా ఓటరుగా ఉంటే, ఆమె వివరాలు వారి వద్దే ఉంటాయి కదా" అని అమర్త్యసేన్ ప్రశ్నించారు. అయితే సర్ ప్రక్రియ వల్ల ఏదైనా రాజకీయ పార్టీకి లబ్ధి చేకూరుతుందా? అనే ప్రశ్నకు ఆయన తనదైన రీతిలో స్పందించారు. "నేను ఎన్నికల నిపుణుడిని కాను. కానీ దీని వల్ల బీజేపీ ప్రయోజనం పొందుతుందని కొంత మంది అంటున్నారు.

# గవర్నర్ పదవిని ఆర్ఎన్ రవి అవమానిస్తున్నారు

**తరువాయి భాగం**

సమావేశాల్లో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.


'సమావేశాల ప్రారంభంలో ప్రసంగం చదవకపోవడం ద్వారా గవర్నర్ తన పదవిని అవమానిస్తున్నారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా, జాతీయ గీతాన్ని ప్లే చేయాలని గవర్నర్ పట్టుబట్టారు. ప్రసంగం ముగింపులో జాతీయ గీతాన్ని ప్లే చేస్తామని చెప్పినా వినకుండా సభ మధ్యలో వెళ్లిపోయారన్నారు. గవర్నర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యహరిస్తున్నారు. ఆ ఒక్క కారణాన్ని చెప్పి పదే పదే అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నారు. దేశం, జాతీయ గీతం పట్ల మాకు గౌవరం ఉంది. ఈ విషయంలో ఎవరూ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదు. మాజీ ముఖ్యమంత్రులు సీఎన్ అన్నాదురై, ఎం కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత హయాంలో చూడని సంక్షోభాన్ని నేను ఎదుర్కొంటున్నా. ఇదేం నాకు కొత్త కాదు. గతంలో నేను అనేక సవాళ్లను ఎదుర్కొని వాటిని అధిగమించా' అని ఎంకే స్టాలిన్ అన్నారు.

**మైక్ కట్ చేశారంటూ ఆర్ఎన్ రవి వాకౌట్**

ఇటీవల జరిగిన తమిళనాడు తొలి శాసనసభ సమావేశాలు రాజకీయంగా వివాదాస్పదంగా మారాయి. తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి సభ నుంచి నిష్క్రమించారు. తమిళ తల్లి ప్రార్థనా గీతం పూర్తవగానే జాతీయగీతం ఆలపించకుండా ఆ గీతాన్ని, ప్రసంగ సమయంలో పలుమార్లు మైక్ కట్ చేసి తనను అవమానించారని గవర్నర్ పేర్కొన్నారు. అందుకే సభ నుంచి బయటకు వచ్చేసినట్లు వివరణ ఇచ్చారు. గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది.

'సభలో పదేపదే గవర్నర్ ఆర్ఎన్ రవి మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు' అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్‌కు ఇచ్చిందని, అందుకే ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్‌భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది. ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది.

ఆ తర్వాత దీనిపై సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం వద్దని చెబుతూ రాజ్యాంగ సవరణను కోరాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ



రూల్స్ ఏవీ లేవన్నారు. ఆర్ఎన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. కాగా, ఆర్ఎన్ రవి శాసనసభ సమావేశాల నుంచి బయటికెళ్లడం వరసగా ఇది నాలుగోసారి. 2024, 2025 సంవత్సరాల్లోనూ సభలో ఆర్ఎన్ రవి ప్రసంగించలేదు. గతేడాది కూడా సభలో జాతీయ గీతాలాపన చేయలేదనే కారణంతోనే ఆయన వాకౌట్ చేశారు.





# విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

- ట్రిబుల్ రైడింగ్, ర్యాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయొద్దు
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి
- గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి
- అరైవ్ - అలైవ్, రోడ్డు భద్రతా ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన

**రామగుండం,తెలంగాణ చౌరస్తా:**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వ ర్యంలో గుడ్ మార్నింగ్ స్కూల్ లో పిల్లలకు రోడ్ భద్రత, ట్రాఫిక్ రూల్స్, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ పై, మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల కలుగు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ... ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చి తంగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచే శారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, మైనర్స్ వాహనాలు నడపకూడ దు అని చట్టరీత్యా నేరం అని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని మీమీ కుటుంబ సభ్యులకు తెలుపాలి అని అన్నారు. రోడ్డు భద్రతా నియమా లను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చుని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మీమీ కుటుంబ సభ్యుల, మీ ఇంట్లో ఉండే వాహనాల కు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పేపర్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, లేకుంటే తప్పనిసరిగా చేపించాలని మీరు బాధ్యత గా తల్లితండ్రులకు తెలుపాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ అనూష, స్కూల్ డైరెక్టర్ సమ్మ రెడ్డి టీచర్ లు రజిత, మమతా, చందు, బ్లూ క్లోట్స్ సిబ్బంది మహేష్, సతీష్ పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం

- గ్రామ ప్రజలందరి సహకారం అవసరం
- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి,తెలంగాణ చౌరస్తా:**

గ్రామభివృద్ధిపై దృష్టి సారిద్దామని,దానికి గ్రామ ప్రజలుందరి సహకారం అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవర ణలో మొట్టమొదటి గ్రామసభ జరిగింది. ఈ సం దర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోపాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు కూడా అభివృ ద్ధిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో కావలసిన సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు ,ఇతర సమస్యలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్, జీపీఓ వెంకటేశ్వర్లు,ఎం.ఎల్.హెచ్.పీ కర్రవుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఏ.ఎన్.ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.



# సమ్మక్క జాతరకు పటిష్టమైన బందోబస్త్

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వొద్దు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**రామగుండం,తెలంగాణ చౌరస్తా:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమ్మ క్కసారలమ్మ జాతర లలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని రామగుండం పోలీస్ కమిషన ర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గోదావరి బ్రిడ్జ్ వద్ద సమ్మక్క, సార లమ్మ జాతర ప్రదేశాలని పోలీస్ అధికారులతో సందర్శించారు.జాతర పరిసరాలు, ప్రాంగణం అంతా ఆయన తిరిగి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకొ ని మొక్కులు చెల్లించుకున్నారు.ఇక్కడ జాతర విశేషాలను స్థానికులను అధికారులు అడిగి తె లుసుకున్నారు. ముఖ్యంగా భక్తుల భద్రత రక్షణ చర్యలతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. జాతరకు ఎంత మంది భక్తులు వచ్చేది అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతరప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీకెట్స్ ని చెక్ చేయాలనీ నూతనంగా ఏర్పాటు చేశారు. కావున ఎలాంటి ఇబ్బంది కల గకుండా వాటిని మరొక సారి తనిఖీ చేయాలనీ సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు, భక్తులు, ముఖ్యంగా మహిళల భద్రత, రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. జాతర సందర్భంగా వాహ నాలను పోలీసులు నిర్ణయించిన స్థలాల్లో పార్కింగ్ చేయాలని సూచించారు.సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పె క్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ ఏ ఓ కాంతరెడ్డి, ఫౌండేషన్ బంగారి రాజయ్య, సింగరేణి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు





# క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియ న్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని చర్చిల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 10 లక్షల 80 వేల రూపాయల విలువైన చెక్కులను శనివారం సాయంత్రం ఆయా చర్చిల పాస్టర్లకు ఎమ్మె ల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం 70 చర్చిలకు 21 లక్షల రూపాయలను అందచేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషన ర్ జ్యోతి రెడ్డి, మెప్మ డిపిఓ స్వాతి, సిఓలు రేఖా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# సరస్వతి దేవి పూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :**

వసంత పంచమి పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్ లో బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న సరస్వతి దేవి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు షకీల్, రామ్మోహన్, ఉత్సవ కమిటీ సభ్యులు రవి, చటర్జీ, మండల్, తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల ప్రతిభ గుర్తింపుకు క్విజ్ పోటీలు

- సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**తెలంగాణ చౌరస్తా,నడిగూడెం:**

విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను గుర్తించేందు కు క్విజ్ పోటీలు దోహదపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వ హించిన క్విజ్, వ్యాసరచన,ఉపన్యాస పోటీలను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సా ధించేందుకు ఇష్టంతో చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలుగూరి నాగరా జు,ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కాసాని గో పినాథ్,నిర్వాకులు బీరవల్లి తరుణ్ రెడ్డి,మండవ అనిల్, కొల్లిపాక ప్రేమ్ కుమార్,శ్రీరాముల నవీన్, శ్రీరాముల పవన్,చింతల నరేష్, గురుకుల,కస్తూ రిబా,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు. పాల్గొన్నారు.



# అమెరికా 'రౌడీయిజం' నశించాలి

- సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గం గర్జించాలి
- వెనిజులాపై దాడిని తీవ్రంగా ఖండించిన
- సిఐటియు రాష్ట్ర నాయకులు రంగు రాజేశం
- గోదావరిఖని శ్రామిక భవన్‌లో "వెనిజులా పరిణామాలు"పై జిల్లా స్థాయి సెమినార్

**రామగుండం,తెలంగాణ చౌరస్తా:**

ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తూ,వెనిజులా వంటి ప్రజాస్వామ్య దేశాలపై అమెరికా సాగిస్తున్న దాడులను శ్రామిక వర్గం ఐక్యంగా ఎదిరించాల ని సిఐటియు రాష్ట్ర నాయకులు రంగు రాజేశం పిలుపునిచ్చారు.శనివారం గోదావరిఖనిలోని 'శ్రామిక భవన్'లో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "వెనిజులాపై అమెరికా దాడి దాని పరిణామాలు" అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షు లు వేల్పుల కుమారస్వామి అధ్యక్షత వహించగా, రంగు రాజేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. వెనిజులాలోని సహజ సిద్ధమైన ఆయిల్ ని క్షేపాలను దోచుకుని, తన దేశంలోని కార్పొరేట్ శక్తుల ధనదాహాన్ని తీర్చడమే లక్ష్యంగా అమెరికా ఈ దుశ్చర్యకు పాల్పడిందని విమర్శించారు. ఒక స్వతంత్ర దేశాధినేతను అపసవ్య మార్గాల్లో తొల గించడం ద్వారా అమెరికా తన అగ్రరాజ్య అహం కారాన్ని, రౌడీయిజంను ప్రదర్శిస్తోందని మండిప డ్డారు.ఈ దుశ్చర్యను భారత పాలకవర్గం వెంటనే భారత ప్రభుత్వం ఖండించాలని, అంతర్జాతీయ వేదికలపై వెనిజులా ప్రజలకు మద్దతుగా గొంతు వినిపించాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. ముత్యంరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, నాయకులు బిక్షపతి, ఎం. శ్రీనివాస్, మేదరి సారయ్య, ఎం. రామాచారి, జి. లక్ష్మారెడ్డి, ఎన్. నరసయ్య, టి. నరహరి రావు, సతీష్, యాకూబ్, రవి, లక్ష్మీనా రాయణ సహా సుమారు 80 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.






# జనజీవన స్రవంతిలోకి మావోయిస్టులు

- రామగుండం సి.పి. అంబర్ కిశోర్ ఝా ఎదుట లొంగుబాటు
- మావోయిస్టులు జనజీవన స్రవంతి రావాలి
- ఆర్థిక సహాయం, పునరావాసం కల్పిస్తాం
- సి.పి. అంబర్ కిశోర్ ఝా

**రామగుండం, తెలంగాణ చౌరస్తా:**

మావోయిస్టు సిద్ధాంతాల పట్ల విరక్తి చెంది, ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐ పి ఎస్., ఎదుట లొంగిపోయారు.లొంగి పోయిన వారిలో మిలీషియా, కోరియర్, సాంస్కృ తిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు ఉన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మాజీ శ్రీకాంత్‌తో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన పొడియం కాములు (మిలీషియా కమాండర్), కుంజం ఉంగా (జనఏడి కమాండర్), కుంజం లక్కె, ముడియం జోగ, మోదం భీమ, ముడికం సుక్రం, ముడియం మంగు ఉన్నారు.వీరంతా గత కొన్నే ళ్లుగా ఛత్తీస్‌గఢ్‌తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద లభించే ఆర్థిక సాయం, ఇతర ఫలాలను అం దిస్తామని సి.పి. భరోసా ఇచ్చారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ...అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్ర వంతిలోకి రావాలని కోరారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల వారు తిరిగి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. యువత చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండటం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న స్వపరిపాలన
# దినోత్సవ వేడుకలు

**తెలంగాణ చౌరస్తా,నడిగూడెం:**

నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులే విద్యాశాఖ మంత్రిగా డిఈఓఎంఈఓ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలో పాఠశాలలో పాఠ్యాంశాలు బోధించిన తీరు ఆకట్టుకుంది.విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చదువుతోపాటు అన్ని కార్య క్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యమై భవిష్య త్తుకు మంచి బాటలు వేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్ సైదులు రాంబాబు లక్ష్మి రజియా నాగమణి భవాని శిరీష స్వప్న వీర కుమారి సాజిద విజయ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వభారతిలో విద్యార్థుల విద్యావసంతం

- కన్నులపండువగా 'సామూహిక అక్షరాభ్యాసం'
- చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్



**రామగుండం,తెలంగాణ చౌరస్తా:**

చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతూ, రామగుండంలోని ప్రముఖ విద్యాసంస్థలైన విశ్వ భారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో 'సామూహిక అక్షరాభ్యాస' కార్యక్రమం వైభవంగా జరిగింది. జ్ఞానానికి ప్రతీక అయిన వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం విద్యాసంస్థల ప్రాంగణంలో చిన్నారులకు ఉచితంగా అక్షరాభ్యాసం చేయించారు. సంస్థ చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. చిన్నారుల చేత పలకపై ఓంకారాన్ని దిద్దించి విద్యాబుద్ధులకు పునాది వేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "చిన్నారుల విద్యా ప్రయాణం దైవచింతనతో ప్రారంభం కావడం శుభపరిణామమనీ ,చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులు మా విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని అన్నారు.నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,విశ్వభారతి, నవోదయ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ లో భారతీయ సంస్కృతిని గౌరవిస్తూ, చిన్నారులలో విద్యాసక్తిని పెంపొందించడం తమ పాఠశాలల ప్రత్యేకత అని చైర్మన్ యాదగిరి గౌడ్ స్పష్టం చేశారు.ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల అక్షరాభ్యాస ఘట్టాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యం చేసిన ఈ వినూత్న ప్రయత్నంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.






# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :**

ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితో పాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి,వ్యవసాయ శాఖ ఏడి మనోహర,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి దూత మల్లేష్ తో 100 మంది

**చేవెళ్ల తెలంగాణ చౌరస్తా:**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చేవెళ్ల మున్సిపాలిటీ రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది.కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా భావించిన ప్రాంతాల్లోనే పతనం ప్రారంభమైందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 1వ వార్డు మొండివాగు ప్రాంతానికి చెందిన కీలక నేతలు కాంగ్రెస్ నాయకుడు దూత మల్లేష్, అలాగే ఊరెళ్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బండ్ల శ్రీనివాస్ శనివారం తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ లో చేరడం. సంచలనంగా మారింది మాజీ మంత్రి, సీనియర్ నేత సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ ఇన్‌చార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో దూత మల్లేష్ గులాబీ కండువా కప్పుకొని అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరారు.మల్లేష్ వెంట సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో చేవెళ్ల రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఈ సందర్భంగా దూత మల్లేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ విధానాలపై నమ్మకంతో పార్టీలో చేరామని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు నుంచే గులాబీ జెండా ఎగురవేసి, మొత్తం చేవెళ్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఇన్‌చార్జి దేశమల్ల ఆంజనేయులు బ్యాగరి నర్సింలు చాకలి కృష్ణ ఊరడి రాం ప్రసాద్ చందు ఊరడి నర్సింలు మాధవ్ రెడ్డి సునిగంటి విట్టలయ్య రమేష్ పాల్గొన్నారు.




# బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

- ప్యారాలీగల్ వాలంటరీ మ్యాతరి కృష్ణ

**కొత్తపల్లి, తెలంగాణ చౌరస్తా:**

బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ కృష్ణ అన్నారు.నారాయణపేట జిల్లా,కొత్తపల్లి మండల పరిధిలోని భూనీడ్ గ్రామం గవర్నమెంట్ హైస్కూల్ జెడ్ పి హెచ్ ఎస్ లో శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహానికి చట్టబద్ధమైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్స రాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని సూచించారు.మీ గ్రామంలోని పిల్లలు ఎవరైన చట్టబద్ధ వయసు రాకముందు పెళ్లికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిస్తే దయచేసి గళం విప్పండి మీరు సమాచారం తెలియజేయాలని అనుకుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేయాలన్నారు.మనమందరం కలిసి నారాయణపేటను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలమన్నారు.అబ్బాయిలు అమ్మా యిలు బాగా చదువుకొని పెద్ద కలలుకనే సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే జిల్లాగా నారాయణపేటను మారుద్దాం అని వారితో చెప్పారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,
- సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

**తొర్రూరు,తెలంగాణ చౌరస్తా:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తొర్రూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రభుత్వ చీఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ లతో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల అహంకారాన్ని పది రోజుల్లో దించిన ఘనత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీరెడ్డిలదని అన్నారు.ప్రజా ప్రభుత్వానికి మరింత బలం పెరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లే... పార్టీలో కూడా ఉంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగామని, మీరు కూడా ఈ స్థాయి నుంచి ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చు అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చారు.నెల నెలకు అప్పులు కట్టడమే సరిపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారని,గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు కూడా అపాయింట్మెంట్ దొరకక పోయేదని ఇప్పుడు సామాన్యులకు కూడా సీఎం అపాయింట్మెంట్ దొరుకుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి కృషి చేస్తామని అన్నారు.పాలకుర్తి ప్రజల చేతిలో ఓడిపోయిన మాజీ మంత్రి దయాకర్ రావు పాలకుర్తిలో బిఆర్ఎస్ బలపడుతుందని మాట్లాడుతున్నాడని,మచ్చలేని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తోనే కలిసి పనిచేస్తామని సిపిఎం,సిపిఐ పార్టీల నాయకులు మద్దతు పలకడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయన్నారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలన్నారు. తొర్రూరులో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతిపత్రం అందించారు. దీంతో మంత్రి స్పందించి మినీ స్టేడియం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు. మంత్రి స్పందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,చాపల అనిత బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పింగిలి ఉష,జలకం శ్రీనివాస్, ధరావత్ సోమన్న,వెంకటాచారి, అచ్చిరెడ్డి,నడిగడ్డ శీను,సురేష్, దొంగరి శంకర్,గజానంద్,భూసాని రాము, హరీష్,కల్లూరి కుశాల్, మనోహర్, సురేందర్, సంపత్, మధు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఆడపిల్లల పట్ల వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం

- బాలికలను చదవనిద్దాం... ఎదగనిద్దాం
- బాలికా సాధికారత సాధిద్దాం
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

జిల్లాలో బాలికలను చదివించి ఎదగనిచ్చి బాలికా సాధికారత సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతకం చేసి మాట్లాడారు.బాలిక విద్యకు ప్రాధాన్యతనిచ్చి వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అన్నారు.ఆడపిల్లల పట్ల వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలన్నారు.బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేట ను మార్చడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి సమూలంగా బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ ఇన్ ఛార్జీ జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్,డిఆర్డిఓ మొగులప్ప,డీపీఆర్ వో రషీద్,జిల్లా అధికారులు ,ఎంపీడీఓలు,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు,జెండర్ స్పెషలిస్టులు అనిత,నరసింహ,ఇన్ ఛార్జీ డీసీపీ కరిష్మా,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నర్సిములు, తిరుపతయ్య, వెంకట్, సాయి,మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# బాలికలే దేశ భవిత

- వారిని చదివించడం మనందరి బాధ్యత
- జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా శనివారం "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ లో బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న భారతదేశం "జాతీయ బాలికా దినోత్సవం" జరుపుకుంటున్నాం.బేటీ బచావో బేటీ పఢావో" వంటి ప్రభుత్వ పథకాలు బాలికల రక్షణ,విద్యకు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు. దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలపై,ఆడపిల్లల హక్కుల గురించి బాలికలకు తగిన రక్షణ,ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో చర్చించారు.ఆడపిల్లల పట్ల తల్లిదండ్రుల ఆలోచనా ధోరణి మారాలని అవగాహన కల్పించారు.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ న్యాయవాది నందు నామాజీ,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జీ. నరసింహ పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, పార లీగల్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు



# గ్రామ పంచాయతీ భవన పనుల ప్రారంభం

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో నూతనంగా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ముగ్గు పోసి,సీసీ రోడ్లకు పనులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....గ్రామల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజనవేన స్వరూప సదయ్య, ఉపసర్పంచ్ ఆమిదాల స్వామి, వార్డు సభ్యులు భాగ్య లక్ష్మి,నరేష్,రాకేష్, మహేందర్,మీర్జంపేట సర్పంచ్ పోశాల శైలజ సదనందం గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ రామిడి డి.తిరుపతిరెడ్డి,శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మదాసీ సతీష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

- మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
- జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- భారతినగర్ డివిజన్‌లో రూ. 10 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :**
మహిళల అభ్యున్నతికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి మేయర్ విజయలక్ష్మి ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ, కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో రూ.5.77 కోట్ల వ్యయంతో నిర్మించిన 104 దుకాణాల రైతు బజార్, రూ.2.47 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఎంఐజీ కాలనీ, వాటర్ ట్యాంక్ సమీపంలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే భారతి నగర్ డివిజన్ పరిధిలో నిర్మించిన రైతు బజార్, ఫంక్షన్ హాల్ ప్రారంభించినట్టు చెప్పారు. రైతు బజార్ లో ఉన్న దుకాణాల్లో మహిళలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో 7 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, ఈ ఏడాది 15 లక్షలకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కలెక్టరేట్ లో తెలంగాణ చౌరస్తా క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఆవిష్కరణ
- పత్రికలు సమాజాభివృద్ధిలో కీలకం
- తెలంగాణ చౌరస్తా, పత్రిక రంగంలో ముఖ్యపాత్రను పోషించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష....
- క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసిపి,సిఐ
- తెలంగాణ చౌరస్తా కథనాలపై హర్షం వ్యక్తం చేసిన పోలీసులు



**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా :**
అనతి కాలంలోనే అశేష ప్రజాదారణ పొందిన తెలంగాణ చౌరస్తా పత్రిక క్యాలెండర్ ను పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ....సమాజాభివృద్ధిలో పత్రికలు కీలక పాత్రను పోషిస్తాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో పత్రికలు ప్రభుత్వ విధానాలని,ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్రను పోషిస్తాయని తెలిపారు. తెలంగాణ చౌరస్తా పత్రిక, రానున్న రోజుల్లో పత్రిక రంగంలో తనదైన ముద్ర వేస్తూ ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి ,సిబ్బందికి రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన పెద్దపల్లి ఏసిపి,సిఐ...**
రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జిల్లా ఏసిపి కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ కుమార్, సిఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ చౌరస్తా పత్రికను క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పత్రికలు తమ బాధ్యతను సమస్యల పరిష్కారంలో చూపుతూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా,అనునిత్యం ప్రజల్లో ఉంటూ తమ గొంతును బలంగా వినిపిస్తాయన్నారు.తెలంగాణ చౌరస్తా పత్రిక అతి తక్కువ సమయంలోనే ప్రజలకు చేరువై,సమస్యల పరిష్కారంలో తమ పాత్రను పోషిస్తుందన్నారు.తెలంగాణ చౌరస్తా యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల బిఆర్ఎస్ సన్నద్ధం

- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు
- మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా ప్రత్యేక సమన్వయకర్తల నియామకం
- అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో సమన్వయకర్తలది కీలకపాత్ర
- ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి నివేదికలు
- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల కోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా బీఆర్ఎస్ ఇన్‌చార్జీలను నియమించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా ప్రత్యేక సమన్వయకర్తలను నియమించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాల్టీకి ఒక సీనియర్ నాయకుడిని ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలను అప్పగించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఏకం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం ఈ సమన్వయకర్తల ప్రధాన బాధ్యతగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు వారు నిరంతరం ఆయా మున్సిపాల్టీల్లో అందుబాటులో ఉంటారని వివరించారు.
మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఈ సమన్వయకర్తలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎన్నికల సరళిని, క్షేత్రస్థాయి నివేదికలను ఎప్పటికప్పుడు తెలంగాణ భవన్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అందేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం

- కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి
- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా :**
రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు పిలుపునిచ్చారు.రాత్రి 12 వ డివిజన్ భగత్ నగర్లో తిప్పారపు స్వప్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజేందర్రావు హాజరై మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.కరీంనగర్ ప్రజలు తాగునీరు తాగుతున్నారంటే జగపతిరావు చేసిన కృషి కారణమని పేర్కొన్నారు.కరీంనగర్ సమగ్ర అభివృద్ధికి కృషిచేసిన ఘనత జగపతిరావుకే దక్కుతుందని తెలిపారు.జగపతిరావు ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశానని పేర్కొన్నారు.కరీంనగర్ ప్రజల కు ఎల్లవేళలా అర్ధరాత్రి అపరాత్రి వెన్నంటే ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు చాడకొండ గడ్డం, విలాస్ రెడ్డి,తిప్పారపు శ్రీనివాస్,వైద్యులు అనిల్ కుమార్,కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపెట్ గ్రామం లో అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ లకు శ్రీమంతం ను, చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ దాసరి సునీత స్వామి హాజరై మాట్లాడుతూ...ప్రభుత్వం గర్భిణీ స్త్రీల పట్ల,పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు.ప్రభుత్వం అందించే అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అందరికీ అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పోతారవెన సంతోష్, వార్డు సభ్యులు బోయిని రాజు,గిరావెన పద్మ మధునయ్య,పంచాయతీ సెక్రటరీ,ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్ మహిళలు పాల్గొన్నారు.

# పోరాటాల పోతిళ్ళు రాములమ్మ

## న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్



- విప్లవకారులకు సద్దులు కట్టి,సెంట్రిగా నిలబడ్డ ధీరవనిత
- రాములమ్మ మృతి న్యూ డెమోక్రసీకి తీరనిలోటు
- న్యూ డెమోక్రసీకి సీనియర్ నేత పెద్దింటి రంగారెడ్డి



**నూతనకల్ తెలంగాణ చౌరస్తా**
చిల్పకుంట్ల గ్రామంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ నిలబడడం కోసం పులుసు రాములమ్మ ఎంతగానో కృషి చేసిందని వారి మరణం పార్టీకి తీరని లోటని న్యూ డెమోక్రసీ కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు.అనారోగ్యంతో శుక్రవారం రాములమ్మ మృతి చెందారు. శనివారం ఆమె పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ రాములమ్మ అమరత్వం పార్టీకి తీవ్ర నష్టదాయకం అని పేర్కొన్నారు. 1979వ సంవత్సరంలో గ్రామంలో జరిగిన ప్రతిఘటన పోరాటంలో (ఎమ్ఎల్ )పార్టీ కార్యకర్తలు ఊరుకు దూరంగా ఉన్నటువంటి సందర్భంలో రాములమ్మ పార్టీ నేతలకు,కార్యకర్తలకు సద్దులు మోసి ఆశ్రయం ఇచ్చి తన ఇంటిని పోరాటాల పొత్తిలిగా మార్చిన ధీర వనిత అని తెలిపారు. పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య మాట్లాడుతూ రాములమ్మ అబ్బులు,తనవంతు పార్టీకి సేవ చేస్తూనే తన కుటుంబాన్ని సరైన మార్గంలో నడిపించుకుంటూ, పేదల సాధల కోసం, పనిచేయాలని తపనతో తన ముగ్గురు కొడుకులను సమాజ శ్రేయస్సు కోసం, గ్రామ అభివృద్ధి కోసం తన పెద్ద కుమారుడిని పులుసు, (పరిమళ) వెంకన్న,సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ గ్రామ సర్పంచ్ గా చేసి, తన రెండవ కుమారుడు, పులుసు సత్యం(మాజీ పిడిఎస్ యు )నాయకులు పోలీసు హోదాలో నిలిపి బడుగు బలహీన వర్గాల కోసం, తలలోనే నాలుకలాగా తపించే వ్యక్తిగా తీర్చిదిద్ది, అదేవిధంగా చిన్న కుమారుడు పులుసు చంద్రం సాక్షి పత్రిక ఎడిటర్ గా తన సేవలను సమాజానికి అందిస్తున్నటువంటి కుమారులను కన్నా ఆదర్శ మాతృమూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంటా నాగయ్య,దేసోజు మధు,కిరణ్,భూపాల్ రెడ్డి, బిక్కి ప్రవీణ్,రవి,రమేష్, సైదులు,భారత్ పాల్గొన్నారు.

# మౌని రాయ్ కి చేదు అనుభవం..

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీగా.. గ్లామర్ నటిగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మౌనీ రాయ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అందంతో.. మత్తెక్కించే కళ్ళతో అభిమానులను మాయ చేస్తూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమెకు తాజాగా చేదు అనుభవం ఎదురయింది. ముఖ్యంగా తాతల వయసున్న వ్యక్తులు తనతో అసభ్యకరంగా ప్రవర్తించారు అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మరి అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం..బాలీవుడ్ సెలబ్రిటీగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మౌనీ రాయ్ కు హర్యానాలోని కర్నాల్ లో జరిగిన ఒక వివాహ వేడుకలో అసహ్యకరమైన అనుభవం ఎదురయిందట. ఈ ఘటనపై ఆమె సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "నేను ప్రదర్శన ఇవ్వడానికి స్టేజ్ పైకి వెళ్తున్న సమయంలో కొంతమంది పురుషులు , వృద్ధులు ఫోటోలు తీసే నెపంతో నాపై అసభ్యకరంగా ప్రవర్తించారు. నడుము పై చేతులు వేయడం, దగ్గరకు వచ్చి అనుచితంగా తాకడం వంటి చర్యలు నన్ను తీవ్రంగా మనస్థాపానికి గురిచేసాయి. ముఖ్యంగా నేను వద్దని చెప్పినా వాళ్ళు వెనక్కి మాత్రం తగ్గలేదు. ఇది చాలా అవమానకరంగా అనిపించింది" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది మౌని రాయ్. "స్టేజ్ కింద మాత్రమే కాదు స్టేజ్ పై ప్రదర్శన ఇస్తున్న సమయంలో కూడా కొంతమంది అసభ్య సంకేతాలు చేయడం, అభ్యంతరకర పదజాలంతో వేధించడం నన్ను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసింది. ముఖ్యంగా ఈ వ్యవహారంలో ఆర్గనైజర్లు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తట్టుకోలేకపోయాను. ఇలాంటి ఈవెంట్లలో ఆర్టిస్టుల భద్రతకు కనీస ఏర్పాట్లు చేయకపోవడం మరింత బాధాకరం" అంటూ చెప్పుకొచ్చింది మౌనీ రాయ్. ఇక ప్రస్తుతం మౌనీ రాయ్ తనకు ఎదురైన చేదు అనుభవం గురించి అభిమానులతో చెప్పుకోవడంతో నెటిజన్స్ సైతం ఆమెకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. పబ్లిక్ ఈవెంట్లలో మహిళా కళాకారులకు సరైన భద్రత కల్పించాల్సిన బాధ్యత ఆ ఈవెంట్ నిర్వాహకులదేనని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. మౌనీ రాయ్ విషయానికి వస్తే.. హిందీ టెలివిజన్ సీరియల్స్ లో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకున్న ఈమె టీవీ సీరియల్స్ లో ఇండియాలోనే అత్యధిక పారితోషకం తీసుకుంటున్న సెలబ్రిటీ జాబితాలో ఒకరిగా నిలిచింది. నాగిన్ సిరీస్ తో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె ఇందులో నాగిని పాత్రలో తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించింది. అంతేకాదు ఇందులో అద్భుతమైన నటన కనబరిచినందుకు రెండు ఫిలింఫేర్ అవార్డులు, రెండు ఐటిఏ అవార్డులతో పాటు IIFA అవార్డులు కూడా లభించాయి.. సీరియల్స్ లోనే కాకుండా సినిమాలలో కూడా నటించింది . 2011లో హీరో హిట్లర్ ఇన్ లవ్ అనే సినిమాతో సినీ రంగప్రవేశం చేసింది. ఇందులో ఉత్తమ నటన కనబరచడంతో ఉత్తమ మహిళ అరంగేట్రం కోసం ఫిలింఫేర్ అవార్డుకు నామినేషన్ కూడా అందుకుంది.ఇక 2022లో బ్రహ్మాస్త్ర పార్ట్ 1 సినిమాలో కూడా నటించింది.



Published and Managing Director by Gaddam Shyam on behalf Mithra Publications, Published at 1-9-1113/1/B, Street No. 11, Vidyanagar, Hyderabad, Telangana-500044.
Editor: GADDAM SHYAM, RNINO. TELTEL12241, tcnewsweb@gmail.com